నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
బుధవారం 25 అక్టోబర్ 2023

| | | | |
|---|---|---|---|
| టైడల్ అడవులకు మరో పేరేమిటి? | వంటచెరకు ఎక్కువగా ఏ అడవుల నుంచి లభ్యమవుతుంది? | నీలగిరి పర్వతాలు ఏ శ్రేణికి చెందినవి? | హిందూ మహాసము ద్రంలో ఏర్పడే చక్రవాతాలు? |
| మాంగ్రూవ్ అడవులు | చిట్టడవులు | పశ్చిమ కనుమలు | సైక్లోన్‌లు |

# ధ్రువ ప్రాంతాలు శీతలంగా ఉండటానికి కారణం?

గ్రూప్స్ ప్రత్యేకం

జాగ్రఫీ



**560. సూర్యచంద్రుల గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏర్పడేది?**
1. సముద్ర ప్రవాహాలు
2. ఆటుపోట్లు
3. భూకంపాలు 4. అగ్ని శిలలు

**561. కింది వాటిలో ఏది అయన రుతుపవన ప్రాంతం కాదు?**
1. ఇండియా 2. బంగ్లాదేశ్
3. అమెరికా 4. బర్మా

**562. ఏ ప్రాంతం పండ్ల తోటల పెంపకానికి అనుకూలమైనది?**
1. ఎడారి ప్రాంతం
2. మిడిటేరియల్ ప్రాంతం
3. రుతుపవన ప్రాంతం
4. గడ్డి మైదానాలు

**563. కింది వాటిని సరైన క్రమంలో గుర్తించండి.**
ఎ. స్ట్రాటో ఆవరణం బి. ట్రోపో ఆవరణం
సి. ఐనో ఆవరణం డి. మీసో ఆవరణం
1. బి, సి, ఎ, సి 2. బి, ఎ, సి, డి
3. బి, డి, సి, ఎ 4. బి, ఎ, డి, సి

**564. కింది వాటిలో ఒక క్రమ పద్ధతిలో వీచే పవనాలు?**
1. వ్యాపార పవనాలు
2. పశ్చిమ పవనాలు
3. రుతు పవనాలు 4. ధ్రువ పవనాలు

**565. భూకంపాలు వేటి వల్ల సంభవిస్తాయి?**
1. సముద్ర పవనాలు
2. అగ్ని పర్వతాలు
3. సమశీతల చక్రవాతాలు
4. భూగర్భంలో ఒత్తిడి వల్ల

**566. 'హైసోహైట్' అంటే?**
1. సమపీడనం 2. సమ ఉష్ణోగ్రత
3. సమ సూర్యకాంతి
4. సమ వర్షపాత రేఖలు

**567. వ్యాపార పవనాలు వీచేదిశ?**
1. భూమధ్యరేఖా ప్రాంతం నుంచి ఉప అయన రేఖా ప్రాంతానికి
2. ఉప అయన రేఖాప్రాంతం నుంచి భూమధ్య రేఖా ప్రాంతానికి
3. ధ్రువాల నుంచి ధ్రువ ప్రాంతానికి
4. ఉపధ్రువ ప్రాంతం నుంచి ధ్రువ ప్రాంతానికి

**568. భూమధ్య రేఖకు ఉత్తర, దక్షిణ ప్రాంతంలో ఒక ప్రాంతపు కోణీయ దూరం?**
1. రేఖాంశం 2. మధ్య రేఖాంశం
3. అయనం 4. అక్షాంశం

**569. ధ్రువ ప్రాంతాలు శీతలంగా ఉండటానికి కారణం?**
1. శుష్క భూమి అవడం
2. వర్షపాతం అధికంగా ఉండటం
3. సూర్యకిరణాలు ఏటవాలుగా పడటం
4. మంచు అధికంగా ఉండటం

**570. సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాల కక్ష్య ఏ ఆకారంలో ఉంటుంది?**
1. గుండ్రంగా 2. దీర్ఘంగా
3. దీర్ఘ వృత్తాకారంగా
4. దీర్ఘ చతురస్రాకారంగా

**571. తీవ్రమైన యాబైలు ఏ పవన వ్యవస్థ?**
1. తూర్పు పవన వ్యవస్థ
2. పశ్చిమ పవనాలు
3. చక్రవాతాలు 4. తుఫాన్‌లు

**572. స్థానిక కాలం కింది వాటిలో దేనిపై ఆధారపడి ఉంటుంది?**
1. శీతోష్ణస్థితి 2. అక్షాంశాలు
3. సూర్యోదయం 4. ఉష్ణోగ్రత

**573. సముద్రమట్టం నుంచి ఎత్తు పెరిగేకొద్దీ వాతావరణ పీడన ఉష్ణోగ్రత?**
1. పెరిగి తగ్గుతుంది
2. తగ్గి పెరుగుతుంది
3. పెరుగుతుంది 4. తగ్గుతుంది

**574. ఐండాంతర్గత ప్రాంతంలో ఉష్ణోగ్రత సాధారణంగా?**
1. సుమారుగా ఉంటుంది
2. తక్కువగా ఉంటుంది.
3. ఎక్కువగా ఉంటుంది
4. ఒకే మాదిరిగా ఉంటుంది

**575. పొగమంచు ఏర్పడటానికి కారణం?**
1. ధూళి కణాలపై నీటి ఆవిరి ద్రవీభవించడం వల్ల
2. తేమగాలి ఉష్ణోగ్రత పెరగటం వల్ల
3. పొడిగాలి ఉష్ణోగ్రత తగ్గడం వల్ల
4. అధిక సంఖ్యలో ధూళి కణాలుండటం వల్ల

**576. సూర్యుడు తూర్పున ఉదయించటానికి కారణం?**
1. సూర్యుడు తూర్పున ఉండటం వల్ల
2. భూమి పశ్చిమం నుంచి తూర్పునకు తిరగడం వల్ల
3. సూర్యుడు తన చుట్టూ తాను తిరగడం వల్ల
4. 66 1/2 డిగ్రీల వద్ద భూమి వాలి ఉండటం వల్ల

**577. వాతావరణంలో నీటి ఆవిరి?**
1. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ పెరుగుతుంది
2. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ తగ్గుతుంది
3. ఉష్ణోగ్రత మార్పు చెందినా స్థిరంగా ఉంటుంది
4. ఏదీ కాదు

**578. వాతావరణంలో ఓజోన్ వాయువు ప్రాముఖ్యం?**
1. ఇది భూమిని అల్ట్రా వయోలెట్ కిరణాల నుంచి సంరక్షిస్తుంది
2. ఇది ద్రవీభవనం చెందడానికి సహాయపడుతుంది
3. ఇది మేఘాలు ఏర్పడటానికి సహాయపడుతుంది
4. ఇది రేడియో తరంగాలను పరావర్తనం చేస్తుంది

**579. హిమాలయ పర్వతాల్లోని శిలలు?**
1. అగ్ని శిలలు 2. రూపాంతర శిలలు
3. గ్రానైట్ శిలలు 4. అవక్షేప శిలలు

**580. తడిగా ఉన్నప్పుడు నేల ఉబ్బి, పొడిగా ఉన్నప్పుడు బీటలు వారే నేల మృత్తిక ఏది?**
1. ఒండలి నేల 2. ఎర్రరేగడి నేల
3. నల్లరేగడి నేల 4. లాట్‌రైట్ నేల

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 560-2 | 561-3 | 562-2 | 563-4 |
| 564-3 | 565-4 | 566-4 | 567-2 |
| 568-4 | 569-3 | 570-3 | 571-2 |
| 572-3 | 573-4 | 574-3 | 575-1 |
| 576-2 | 577-1 | 578-1 | 579-4 |
| 580-3 | | | |

**581. అక్టోబర్ మాస వేడికి ప్రధాన కారణం?**
1. అధికస్థాయి ఆర్ధ్రతతో కూడిన అధిక ఉష్ణోగ్రత
2. వేడి అయిన పొడి వాతావరణం
3. చాలా తక్కువ పవనాల వేగం
4. సింధూ - గంగా మైదానాల మీద అల్పపీడన వ్యవస్థలు

**582. పర్వత వాలులపై కట్టలు కట్టి చేసే సాగు?**
1. ట్రక్కు వ్యవసాయం
2. ఏటవాలు వ్యవసాయం
3. కొండ వ్యవసాయం
4. కాంటూర్ వ్యవసాయం

**583. నదీ ముఖ ద్వారాల వద్ద పెరిగే అడవులను ఏమని పిలుస్తారు?**
1. గడ్డి అడవులు 2. ముళ్ల అడవులు
3. లిట్టోరల్ అడవులు
4. ఆకురాల్చే అడవులు

**584. చందన వృక్షాలు సాధారణంగా ఏ రకం అడవుల్లో ఉంటాయి?**
1. అయనరేఖా సతత హరితారణ్యాలు
2. ఆల్పైన్ అడవులు
3. అయన రేఖా శుష్క ప్రాంతాల అడవులు
4. అయన రేఖా ఆకురాల్చే అడవులు

**585. పర్వత ప్రాంతాల్లో నేలకోతను ఏ విధంగా అరికట్టవచ్చు?**
1. భూములను క్రమంతప్పకుండా దున్నడం
2. టెర్రస్ వ్యవసాయం
3. పెద్ద వృక్షాలను నరికేసి భూమిని శుభ్రం చేయడం
4. రోడ్లు వేయడం

**586. విస్తృత వ్యవసాయ లక్షణాలు?**
1. విస్తారమైన భూకమతాలు
2. అధిక శ్రామిక శక్తి
3. అధిక యంత్రీకరణ
4. తక్కువ భూమి వినియోగం

**587. కింది వాటిలో సాంద్రత వ్యవసాయ లక్షణాలు?**
ఎ. తక్కువ పెట్టుబడి
బి. అధిక జన సాంద్రత
సి. చిన్న కమతాలు
డి. అధిక యంత్రీకరణ
1. ఎ, బి 2. బి, సి, డి
3. ఎ, బి, సి, డి 4. ఎ, బి, సి

**588. నీటి ప్రవాహం వల్ల కలిగే నేల క్రమక్షయాన్ని దేని ద్వారా అరికట్టవచ్చు?**
1. అడవుల పెంపకం
2. జలాశయాల నిర్మాణం
3. పశువులను ఎక్కువగా మేపడం
4. నిట్టనిలువు ఏటవాలు ప్రదేశంలో వ్యవసాయం చేయడం

**589. కింది వాటిలో ఏ నేలలకు తక్కువ నీటి పారుదల సౌకర్యం అవసరం?**
1. నల్లరేగడి 2. ఒండలి నేలలు
3. ఎర్రనేలలు 4. లాట్‌రైట్ నేలలు

**590. ఒండలి నేలలు సారవంతమైనవి ఎందుకంటే?**
1. అత్యధిక హ్యూమస్ కలిగి ఉంటాయి
2. అధిక సున్నపురాయిని కలిగి ఉంటాయి
3. మొక్కలు గ్రహించగలిగిన అత్యంత సూక్ష్మ ఖనిజ రేణువులను కలిగి ఉంటాయి
4. దీన్ని రబీ, ఖరీఫ్ పంటకు ఉపయోగించవచ్చు

**591. ఒండలి నేలల్లో ప్రధానంగా ఏవి ఉంటాయి?**
1. అత్యధిక జీవ పదార్థం
2. తక్కువ హ్యూమస్
3. తక్కువ సారం 4. అధిక ఇసుక

**592. కింది ఏ నేలకు అతి స్వల్పంగా దుక్కి దున్నడం అవసరం?**
1. ఎర్రనేలలు 2. నల్లనేలలు
3. లాటరైట్ నేలలు 4. ఒండలి నేలలు

**593. కింది ఏ నేలకు తక్కువ రసాయన ఎరువులు అవసరమవుతాయి?**



1. ఒండలి నేలలు 2. ఎర్ర నేలలు
3. మెట్ట ప్రాంతాల్లోని గోధుమ వర్ణం గల మృత్తిక 4. లాటరైట్ నేలలు

**594. కింది ఏ మృత్తికలను రెగర్ అని సంబోధిస్తారు?**
1. నల్ల రేగడి 2. ఒండ్రు మట్టి
3. లాటరైట్ 4. ఎర్ర నేలలు

**595. కింది వాటిలో సంప్రదాయేతర ఇంధన వనరు ఏది?**
1. జల విద్యుత్ 2. థర్మల్ విద్యుత్
3. సౌరశక్తి 4. పవన శక్తి

**596. లఘువేలా తరంగాలు ఏర్పడటానికి కారణం?**
1. సూర్యుడు, చంద్రుడు దగ్గరగా ఉండటం
2. సూర్యుడు చంద్రుడు ఒకదానికొకటి వ్యతిరేక దిశలో ఉండటం
3. సూర్యుడు, చంద్రుడు భూమికి లంబదిశలో ఉండటం
4. సూర్యుడు, చంద్రుడు ఒకే మార్గంలో ఉండటం

**597. వేడిగాలిని చలిగాలి చుట్టుముడితే కింది వాటిలో ఏది సంభవిస్తుంది?**
1. చక్రవాతాలు
2. వేగంగా వీచే బలమైన పవనాలు
3. ప్రతి చక్రవాతాలు
4. శీతల పవనాలు

**598. వర్షం వల్ల, నదుల వల్ల, పవనాల వల్ల భూమి క్రమంగా కొట్టుకుపోవడాన్ని ఏ విధంగా పిలుస్తారు?**
1. క్రమక్షయం 2. ఆకు రాల్చడం
3. అపఘర్షణ 4. అపక్షయం

**599. పర్యావణంలో ఉండేది?**
1. భౌతిక వాతావరణం
2. జీవ పదార్థాలు
3. భౌతిక వాతావరణం, అందులో జీవించే ప్రాణులు
4. జలావరణం

**600. రుతుపవనాలు వాటి పరిమాణాన్ని మినహాయిస్తే అవి ప్రధానంగా?**
1. భూమి నుంచి సముద్రం వైపు వీచే పవనాలు
2. వ్యాపార పవనాలు
3. పశ్చిమ పవనాలు 4. స్థానిక పవనాలు

**601. సూర్యుడికి భూమి అతి దగ్గరగా వచ్చే రోజు ఏది?**
1. జనవరి 3 2. డిసెంబర్ 23
3. మే 21 4. జూన్ 21

**602. సూర్యుడికి భూమి అతి దూరంగా వచ్చే రోజు ఏది?**
1. జూలై 4 2. డిసెంబర్ 21
3. మే 27 4. జూన్ 27

**603. హిందూ మహాసముద్రంలో చాలా లోతైన ప్రదేశం ఏది?**
1. జావాట్రెంచ్
2. అడ్రియాటిక్ తీరం
3. అండమాన్ తీరం 4. కార్ల్స్‌బర్గ్ రిడ్జ్

**604. పర్వతం కనీస ఎత్తు?**
1. 900 మీటర్లు 2. 600 మీటర్లు
3. 950 మీటర్లు 4. 450 మీటర్లు

**605. కేటర్ అంటే?**
1. అగ్ని పర్వత ముఖ ద్వారం
2. గ్రహం
3. అగ్ని పర్వతం 4. పర్వత శిఖరం

**606. హిమానీనదాల వల్ల క్రమ పద్ధతిలో నిక్షేపితమైన చిన్న చిన్న గుట్టలను ఏమంటారు?**
1. ఎస్కార్‌లు 2. డ్రమ్లిన్స్
3. సర్కులు 4. స్టాలమైట్‌లు

**607. వెసూవియస్ అగ్నిపర్వతం ఏ రకానికి చెందింది?**
1. క్రియాశీల 2. నిద్రావస్థ
3. మృతప్రాయం 4. చురుకైన

**608. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలను భూమిపై ప్రసరించకుండా ఆపేది?**
1. ఓజోన్ ఆవరణం 2. ట్రోపో ఆవరణం
3. స్ట్రాటో ఆవరణం 4. ఐనో ఆవరణం

**609. సమశీతోష్ణ మండల గడ్డి మైదానాల్లో ప్రసిద్ధి చెందిన జంతువులు?**
1. అడవి దున్నలు 2. ఏనుగులు
3. సింహాలు 4. పులులు

**610. ఆర్థిక పరిపుష్టి కోసం ఎక్కువగా ఉపయోగపడే అడవులు ఏవి?**
1. మాంగ్రూవ్ అడవులు
2. శంఖాకార అడవులు
3. సతత హరితారణ్యాలు
4. రుతుపవన అరణ్యాలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 581-1 | 582-4 | 583-3 | 584-4 |
| 585-2 | 586-3 | 587-2 | 588-1 |
| 589-1 | 590-3 | 591-2 | 592-2 |
| 593-1 | 594-1 | 595-3 | 596-3 |
| 597-1 | 598-1 | 599-3 | 600-4 |
| 601-1 | 602-1 | 603-1 | 604-1 |
| 605-1 | 606-2 | 607-2 | 608-1 |
| 609-1 | 610-1 | | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో